

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 02-08-2025 సంపుటి : 07 సంచిక : 84 పేజీలు : 8 వెల : రూ 3-00

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: సిఎంచంద్రబాబు



కడప: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ) స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు చంద్రబాబు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని నిలదీశారు సీఎం చంద్రబాబు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లుగా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు ఇవాళ(శుక్రవారం ఆగస్టు 1) పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ. 3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ. 14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ. 6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, ఖ4 బంగారు కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు.

# సైబర్ ముఠా చేతుల్లో తెలుగు యువకులు..

## డిప్యూటీ సీఎం పవన్‌కు విజ్ఞప్తి



ఉద్యోగాల కోసం థాయ్‌లాండ్ వెళ్లిన తెలుగుయువకులకు ఊహించని షాక్ తగిలింది. సైబర్ నేరగాళ్లు వారిని నమ్మించి మోసం చేశారు. ఉద్యోగాలంటూ తీసుకెళ్లి సైబర్ నేరాలకు పాల్పడాలంటూ వేధిస్తున్నారు. వారి ఆదేశాలను తిరస్కరించినా, ఎదురు ప్రశ్నించినా చిత్రహింసలకు గురి చేస్తున్నారు. రోజుకు 16 నుంచి 20 గంటలపాటు పని చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. ఆడవాళ్ల గొంతుతో సైబర్ నేరాలకు పాల్పడాలంటూ ఆదేశాలు ఇచ్చారు. ఇంగ్లీష్ రాదు, చాటింగ్ చేయలేమని చెప్పిన ఓ యువకుడిపై ఇనుప హాకీ స్టిక్‌తో దాడి చేశారు. విచక్షణా రహితంగా కొట్టారు. సైబర్ ముఠా నుంచి పారిపోలేని పరిస్థితిలో వారంతా బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తమను కాపాడాలంటూ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వీడియో సందేశం పంపారు. ఆ వీడియోలో తమ బాధనంతా చెప్పుకున్నారు. 'అన్నా నువ్వే మమ్మల్ని కాపాడాలి' అంటూ ప్రాధేయపడ్డారు. సురక్షితంగా కుటుంబసభ్యుల దగ్గరకు చేర్చాలని కోరారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 01 - జిల్లాలో ఈనెల 15వ తేదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 79,వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలందరిలో దేశభక్తి భావాలు పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా మూడు కల్చరల్ ప్రోగ్రాములు మాత్రమే ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. విద్యార్థులకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకంగా వాటర్ బాటిల్స్ కు స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పట్టణంలో బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు.

# ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

## ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు






న్యూఢిల్లీ,ఆగస్ట్1: ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు- చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు- దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# 30, బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్

## పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 01 – రాష్ట్ర ప్రభుత్వం పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా పీ4 విధానాన్ని అమలు చేస్తోందని పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు,ధనికులమధ్య అంతరాలు తగ్గించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నంద్యాల పట్టణంలోని 15, వ వార్డు గోపాల్ నగర్ లో అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి... ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా నంద్యాల పట్టణంలోని గోపాల్ నగర్ 15,వ వార్డులో నివాసముంటున్న 75 సంవత్సరాల ఒంటరి మహిళకు కలెక్టర్ 4, వేల రూపాయల పెన్షన్ అందజేస్తూ వారి ఇంటిని సందర్శించారు. తులసమ్మ కుటుంబ పేదపరిస్థితిని చూసి జిల్లా కలెక్టర్ చలించిపోయి ఆమె కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తులసమ్మకు తెలిపారు. గతంలో చెంచుగూడెంలోని నెమలికుంటలో జిల్లా కలెక్టర్ 29 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. నేడు గోపాల్ నగర్ లోని తులసమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకొని ఈ 30 బంగారుకుటుంబాలకు జీవనోపాధి, మరియు ఆరోగ్య విషయాలు, వారిపిల్లల చదువులు, ఇతర అవసరాలను అడిగి తెలుసుకొని వారికి వంట సామానులు, దోమతెరలు, బెడ్ సీట్లు అందజేశారు. బంగారు కుటుంబాలను అన్ని విధాల ఆదుకొని సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని జిల్లాలోని మరింత మంది మార్గదర్శకులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.




# సంపాదకీయం

శనివారం 02-08-2025

## ఆపరేషన్ సింధూర్

### ఎవరు పాస్... ఎవరు ఫెయిల్

పహేల్గాం లో ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించాయి. ఆపరేషన్ సింధూర్ అని పేరుతో నిర్వహించిన ఈ దాడులతో పాకిస్తాన్ దాదాపు కాళ్ళ బేరానికి వచ్చింది. అయితే ఈ విషయంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి ఈ ఆపరేషన్ ఈ విధంగా నిర్వహించారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిబిరాలను దాడి చేసే సందర్భంగా పాకిస్తాన్ ఈ విధంగా స్పందించింది, అందుకు భారత్ ఎలా వాటిని తిప్పికొట్టిందనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. అయితే కానీ ఈ విషయంలో లోక్ సభలో లోతుగా చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టడం చర్చకు దారితీసింది. ఈ విషయంలో కాంగ్రెస్ ఆ ఆపరేషన్ కు సంబంధించి వివరాలను అడగడం లో తప్పేమీ లేదు. కానీ బహిరంగంగా ఈ విషయంపై చర్చించాలని పట్టుపట్టడం బీజేపీని ఇరుకున పెట్టాలని చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.నరేంద్ర మోడీ సూటిగా మాట్లాడుతారు. ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతారు. అవసరమైతే లోతైన విషయాలను బయటకు తీసి.. గత పరిణామాలను ప్రజల ముందు ఉంచుతారు. తద్వారా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తారు. అయితే అలాంటి మోడీ ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరు.. మాట్లాడిన తీరు ప్రతిపక్షాలకు ఆయాచితమైన వరం లాగా మారిందని విశ్లేషకులు అంటున్నారు.పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిగింది. ఈ చర్చలో పాకిస్తాన్ దేశాన్ని.. ప్రతిపక్షాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం యుద్ధంలో ఓడిపోయిందంటే కొంతమందికి బాధ కలుగుతుందని ప్రధాని ఆరోపించారు. దేశ ప్రజల ముందు ప్రతిపక్ష పార్టీ నాయకులు పాకిస్తాన్ దేశానికి వత్తాసు పలుకుతున్నారు అనే దిశగా సంకేతాలు ఇచ్చారు. కానీ నరేంద్ర మోడీ మాట్లాడిన తీరును చూస్తే వేరే విధంగా ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రొజెక్ట్ చేసుకోలేకపోతోంది.ఆపరేషన్ సిందూర్ గురించి చర్చ జరిగినప్పుడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వేరువేరుగా కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. “యుద్ధాన్ని ఆపానని శ్వేత దేశం అధ్యక్షుడు చెబుతున్నారు. యుద్ధం ఎవరి ప్రమేయం వల్ల ఆపలేదని మీరు అంటున్నారు. అలాంటప్పుడు శ్వేత దేశ అధ్యక్షుడిని అబద్దాలకోరు అని చెప్పవచ్చు కదా. ఈ పార్లమెంట్ వేదిక ముందు మీరు ఆ ప్రకటన చేస్తే దేశ ప్రజలు సంతోషిస్తారు కదా. దేశ ప్రధాని ఎటువంటి షరతులకు లొంగలేదని భావిస్తారు కదా. పైగా ఇటువంటి బలమైన నేత ప్రధానమంత్రిగా ఉండడాన్ని గొప్పగా అనుకుంటారు కదా..” అని రాహుల్, ప్రియాంక వ్యాఖ్యానించారు.వాస్తవానికి ప్రతిపక్షాలను విమర్శించడంలో.. పాకిస్తాన్ దేశాన్ని దుయ్యబట్టడంలో విజయవంతమైన ప్రధాని.. రాహుల్, ప్రియాంక అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. పైగా యుద్ధాన్ని మధ్యలో ఆపిన ప్రధానిగా ఆయన అపకీర్తి మూటకటుకున్నారు.. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీని మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.. ఇందిరా గాంధీ ధైర్యంలో 50 శాతం వంతు ఉంటే.. యుద్ధాన్ని నరేంద్ర మోడీ మధ్యలో ఆపే వారు కాదని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని ప్రధాని.. ఉగ్రవాదం పై పోరులో చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం కూడా భారత్ ను అడ్డుకోలేదని వ్యాఖ్యానించడం విశేషం.అమెరికా ఉపాధ్యక్షుడు మే 9న తనకు ఫోన్ చేశారని.. పాకిస్తాన్ అతిపెద్ద దాడి చేస్తుందని హెచ్చరించారని.. ఒకవేళ అలాంటి దాడికి వారు దిగితే మా చర్య తీవ్రంగా ఉంటుందని చెప్పానని మోడీ వివరించారు.. రాహుల్ గాంధీ విమర్శించారని, ప్రియాంక గాంధీ ప్రశ్నించారని కాదు గాని.. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని ఒక క్లారిటీ ఇస్తే దేశ ప్రజలకు కూడా మరింత స్పష్టత వచ్చేది. ఈ విషయంలో ప్రధాని ఎందుకనో అసలు విషయం దాస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు..ఈ ఆపరేషన్ లో భారత్ పై కూడా పాకిస్తాన్ ఎదురుదాడి చేసి జెట్ ఫైటర్స్ ను కూల్చివేసినట్లు ప్రచారం చేసుకోవడం సర్వసాధారణమే. అయితే ఎన్ని జెట్ ఫైటర్స్ మనం కోల్పోవాల్సి వచ్చింది, ఈ విషయంలో ట్రంప్ ఎందుకు జోక్యం కల్పించుకోవాల్సి వచ్చింది. ఆపరేషన్ ను ఆపేయాలని ట్రంప్ అన్న వెంటనే ఎందుకు ఆపాల్సివచ్చిందనే విషయాలపై వివరాలు తెలియచేయాలని కాంగ్రెస్ సభలో కోరింది.ఈ ఆపరేషన్ తో చావుదెబ్బ తిన్న పాకిస్తాన్ ఇంకా ఒకటి, రెండు రోజులు యుద్ధం ఇలాగే కొనసాగితే తాము నామరూపాలు లేకుండా పోతామని గ్రహించి అమెరికా శరణు వేడినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ట్రంప్ ఇక ఆపరేషన్ ఆపివేయాలని ప్రధానిని కోరడం ఆ సమయంలోనే యుద్ధ విరమణ ప్రకటించడంతో ట్రంప్ కోరిక మేరకే యద్ధం ఆపారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని, భారత్ పై ట్రంప్ ఆధిపత్యం ఏంటనే ప్రశ్న కూడా ఉత్పన్నమయ్యింది. ట్రంప్ చేయమంటే యుద్ధం చేయడం, ఆపమంటే ఆపివేయడంలోకూడా అనుమానాలు వ్యక్తం అయ్యాయి.

## మంథని నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ఆయన లక్ష్యం



**-నేడు మంథని నియోజకవర్గంలో పర్యటించనున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**
**-అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, భూమి పూజలు చేయనున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**
**-నూతన ఏఎంసీ ఛైర్మన్ లను, పాలకవర్గాలను సన్మానించనున్న మంత్రి**

మంథని ఆగస్టు 1, (న్యూస్ పల్స్) మంథని నియోజకవర్గంలోని గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పనిచేస్తున్నారు.ఆ దిశగా చర్యలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. మంథని నియోజకవర్గంలోని పలు మండలాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, భూమి పూజలు చేసేందుకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం మంథని నియోజకవర్గంలో పర్యటించనున్నారు.ఆయన రాక సందర్భంగా మంథని నియోజక వర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో, పెద్దపెల్లి జిల్లా మంథని, కమాన్పూర్ మండలాల్లో ప్రభుత్వ యంత్రాంగం తగు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం మంత్రి శ్రీధర్ బాబు పర్యటన వివరాలను విడుదల చేసింది. శనివారం ఉదయం 8 గంటలకు మలహర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ,20 లక్షలకు నిధులతో నిర్మించిన నూతన గ్రంధాలయం భవనాన్ని, 15 లక్షలతో సిసి రోడ్లను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేయనున్నారు అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత ఉదయం 9గంటలకు మంథని మండలంలోని ఎగ్లాస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా 2కోట్ల 70 లక్షలతో నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9-30 నిమి..లకు మంథని మున్సిపాలిటీ పరిధిలో 6 కోట్ల 70 లక్షలతో నిర్మించిన మంథని పెట్రోల్ బంక్ ఏరియా, పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డు నూతనంగానే నెలకొల్పబడిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవము చేయనున్నారు. ఉదయం 10 గంటలకు సింగరేణి సిఎస్ఆర్ కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్స్ మెటీరియల్స్ ను పట్టణంలోని ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంత్రి గారి చేతుల మీదుగా అందజేయనున్నారు. అటవీ శాఖ మరియు మునిసిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఉదయం 10-30నిమి..లకు మంథని మండల పరిషత్ కార్యాలయం వద్ద నమూనా ఇందిరమ్మ ఇంటిని, మంథని మునిసిపాలిటీలో త్వరలో 20 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నిర్మించబోతున్న 410 ఇల్లులకు పైలాన్ శంకుస్థాపన మంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అక్కడే మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్రాంట్ స్కీమ్ నిధుల నుండి నూతన గ్రామపంచాయతీ భవనాలకు కోటి 40 లక్షలతో మంథని మండలంలోని అడవి సోమనపల్లి, ఖానాపూర్, మల్లేపల్లి, అరెంద, గోపాల్ పూర్, ఉప్పట్ల, తోటగోపయ్యపల్లి గ్రామపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 11గంటలకు మంథనిలోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానంతరంమధ్యాహ్నం 12 గంటలకు మంథని గంగాపురి వద్ద ఆర్ఆర్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మంథని , రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ నాలుగు మండలాల లబ్ధిదారులకు మరియు అన్ని మండల 308 ముఖ్యమంత్రి సహాయ నిధి (కోటి 8లక్షలు విలువ చేసే) చెక్కులు,14 కల్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు మంథని ఆర్ఆర్ గార్డెన్ లో మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు, అక్కడే ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో నిర్వహించే సెలబ్రేషన్ లో పాల్గొంటారు. అదేవిధంగామధ్యాహ్నం 2 గంటలకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల నిధులతో నిర్మించిన కల్వచర్ల నుండి లొంక కేశారం వరకు సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేయనున్నారు.మధ్యాహ్నం 3 గంటలకు కమాన్ పూర్ లోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్, పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు.

## చంద్రబాబుతో రేవంత్ లోపాయికారి ఒప్పందం-హరీష్ రావు




హైదరాబాద్ ఆగస్టు 1, (న్యూస్ పల్స్)బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. రేవంత్ రెడ్డి పెదవులు మూసుకోవడం వల్ల చంద్రబాబు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లు అయ్యింది. లోపాయికార ఒప్పందం చేసుకొని ప్రాజెక్టు కోసం సహకరిస్తున్నడు రేవంత్ రెడ్డని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం అయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో పవర్ ఉంది అని లోకేష్ ప్రాజెక్టు కట్టి తీరుతం అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు, ఎందుకు మాట్లాటం లేదు. సీఎం, మంత్రులు ఎందుకు మాట్లాడరు. మీరు లోపాయికార ఒప్పందం చేసుకున్నరు. మీ చీఫ్ సెక్రటరీ ఏమో బనకచర్ల అంశం మీద చర్చకు రాము అని రాస్తడు, రేవంత్ ఏమో బనకచర్ల అంశం ఉన్నప్పటికీ పాల్గొని, కమిటీ వేసేందుకు ఒప్పుకొని వస్తడని అన్నారు.మీ ధైర్యం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నడు. బనకచర్ల కట్టి తీరుతం అంటున్నడు. బనకచర్లపై చంద్రబాబు బుల్డోజ్ విధానానికి బిజేపీ, కాంగ్రెస్ ల మౌనమే కారణం. మీరు సహకరించడం వల్లనే అంత ధైర్యంగా ప్రకటిస్తున్నారు. లోకేష్ ఏమో ప్రాజెక్టు కట్టి తీరుతం అంటే, రేవంత్ రెడ్డి మాత్రం బనకచర్ల కడుతలేరు అంటడు. ఎజెండాలో లేదు అంటడు, డుతం అంటే కదా అడ్డు చెప్పేది అంటడు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకునే పనిలో పడ్డడు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బిజేపీ డూడూ బసవన్న లాగా తలూపుతున్నరు. అందుకే ధైర్యంగా మాట్లాడుతున్నరని అన్నారు.
రేవంత్ గురుదక్షిణలో భాగంగా చంద్రబాబు మెప్పు కోసం, ఢిల్లీ మెప్పు కోసం ప్రయత్నం చేస్తాడు తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు. లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడాడు, అధికారం ఉందని, మంద బలం ఉందని మాట్లాడటం పొరపాటు. మిగులు జలాలు అనేవి నిజంగా ఉంటే కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఎందుకు మీ డీపీఆర్ ను వెనక్కి తిప్పి పంపింది.పోలవరం అథారిటీ, గోదావరి బోర్డు, సిడబ్లుసి, ఎన్విరాన్ మెంట్ సంస్థలు ఎందుకు బనకచర్ల డిపిఆర్ ను తిరస్కరించాయి. నాలుగు కేంద్ర సంస్థలు బనకచర్లను తిప్పి పంపింది నిజం కాదా? మిగులు జలాలు ఉన్నాయని ఎవరు చెప్పారు? ఉంటే ఏపీకి ఎన్ని, తెలంగాణకు ఎన్ని కేటాయించారో చెప్పని అన్నారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎత్తిపోతలకు పొక్క కొట్టుడో, చిల్లు కొట్టుడో ఉండదు. ఆనాడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉండటం వల్ల తెలంగాణకు అన్యాయం జరిగింది. పోతిరెడ్డికి పొక్క పెట్టి నీళ్లు తీసుకుపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నట్లు నీళ్లు తీసుకుపోతా అంటే చూస్తు ఊరుకుంటామా. ఇక్కడ ఉన్నది బిఆర్ఎస్ పార్టీ, తెలంగాణ ప్రయోజనాల కోసం పదవులను గడ్డి పోచలుగా వదులుకున్నోళ్లం. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయి. మీకు వివరాలు పంపిస్తా చూసుకోండి. అనుమతులు లేవు అని ఎలా అంటావని ప్రశ్నించారు.ఎప్పుడు తెలంగాణ ప్రాజెక్టులు అడ్డుకోలేదని చెబుతున్న లోకేష్, , ఇదే విషయం గురించి మీ నాన్న ని అడగండి. ఒక్క కాళేశ్వరం వ్యతిరేకిస్తూ మీ నాన్న గారు ఏడు ఉత్తరాలు రాసారు. మీరేమో వ్యతిరేకించలేదు అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఇచ్చిన అనుమతులు నిలిపి వేయండి, ప్రాజెక్టులు ఆపండి అని లేఖలు రాసారు. కాళేశ్వరం అనేది కొత్త ప్రాజెక్టు కాదు, ప్రాణహితలో అంతర్భాగం, అందుకే ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ వర్తించదు అని స్పష్టంగా కేంద్రం పేర్కొన్నది. కాళేశ్వరానికి అవసరమైన 11 రకాల అనుమతులు తీసుకున్నాం. కాళేశ్వరం మీద కుట్ర చేసి, మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోయకుండా, నీళ్లు ఏపీకి పోవాలి అనే కుట్ర చేస్తున్నట్లుంది. ఏపీలో అక్రమ ప్రాజెక్టులు కట్టి కృష్ణా నదిలో నీళ్లు మళ్లించినట్లు, గోదావరి నీళ్లు మళ్లించాలనేది కుట్ర. రెండు నదులను హస్తాగతం చేసుకునే కుట్రలు జరుగుతున్నాయి.ఆనాడు ఉమ్మడి ఏపీలో అనేక కుట్రలు జరిగాయి. ఇప్పుడు బనకచర్ల కట్టి తీరుతాం అంటున్నారు. మీరు కట్టితీరుతాం అంటున్నారు, మేము అడ్డుకొని తీరుతాం అంటున్నాం.మీ ప్రాజెక్టులను అడ్డుకోవడం మా ఉద్దేశ్యం కాదు, మా హక్కుల గురించి మేం మాట్లాడుతున్నం మా వాటా మాకు ఇవ్వండి గౌరవిస్తం, బుల్డోజ్ చేస్తం అంటే సహించేది లేదు. కేసీఆర్ కాళేశ్వరం కోసం మహారాష్ట్రకు వెళ్లి గవర్నర్, అక్కడి సీఎం ను కలిసారు.మూడు సార్లు వెళ్లి ఒప్పించి, మెప్పించారు. కాళేశ్వరం కట్టారు. సముద్రంలో కలిసే నీళ్లు కదా అంటున్న లోకేష్ గారు.. ఉమ్మడి ఏపీ ఉన్నపుడు 968 టీఎంసీలను తెలంగాణకు వాటాగా కేటాయించారు. విభజన బిల్లు, శ్రీకృష్ణ కమిటీ అన్నింట్లో ఈ వాటా పేర్కొన్నరు. ఇందుకు లోబడి కడుతున్న ప్రాజెక్టులను ఎందుకు ఏపీ ప్రభుత్వం అడ్డుకుంటున్నది. ఉమ్మడి ఏపీలో ఇచ్చిన 968 పరిధిలో కట్టిన ప్రాజెక్టులను అడ్డుకుంటున్నరు, మరి బనకచర్ల ఎట్ల కడుతున్నరు, ఈ ప్రాజెక్టుకు ఉన్న అనుమతులు ఏమిటని అన్నారు.మా నోరు కొడతాం అంటే మాకు హక్కులు లేవా, మేం ఎందుకు ఊరుకోవాలె. సూటిగా లోకేష్ కి అడుగుతున్నా. 968 టిఎంసీలను అంగీకరించండి. దాన్ని వ్యతిరేకిస్తూ కేంద్రానికి రాసిన లేఖలను విత్ డ్రా చేసుకోండి. గోదావరి పై నిర్మించే మా ప్రాజెక్టులను వ్యతిరేకించారు. విత్ డ్రా చేసుకోండి. గోదావరి నీళ్లు కృష్ణాకు మళ్లిస్తే ట్రిబ్యునల్ నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన 155 టిఎంసీలు మాకు ఇస్తమని ఒప్పుకోండి. 1480 టిఎంసీల కంటే ఎక్కువ ఉన్న నీటిని 65:35 ప్రకారం వాటా లెక్క తేల్చాలి. ప్రాంతీయ విద్వేశాలు రెచ్చ గొడుతున్నారు అన్నడు లోకేష్.. గోదావరి నదిలో మా వాటా మాకు కావాలె అంటున్నడు, మిగులు జలాల లెక్క తేలాలి అంటున్నామని అన్నారు. గోదావరి బనకచర్ల ద్వారా గోదావరి నీళ్లు మాత్రమే కాదు, కృష్ణా నీళ్లను కూడా తరలించుకునే కుట్ర ఉంది. ఈ విషయం చంద్రబాబు నాయుడే చెప్పిండు. నాగార్జున సాగర్ కుడి కాల్వను డబుల్ చేస్తాం అన్నడు. నాలుగు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఎందుకు మీ డిపిఆర్ ను తిప్పి పంపాయికట్టి తీరుతాం అంటే అడ్డుకొని తీరుతాం. అనుమతులు తెచ్చుడు మీకు తెలిస్తే ఆపడం మాకు తెలుసని అన్నారు.

## ఆపరేషన్ శివ్ శక్తి.. 100 రోజుల్లో 12 మంది మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్ట్‌లు హతం

న్యూ డిల్లీ ఆగష్టు 1;పహల్గాం దాడి తర్వాత దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై భద్రతా దళాలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాయి. ఇందులో భాగంగా జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా పలు ఆపరేషన్‌లు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌ల ద్వారా 100 రోజుల్లో 12 మంది మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌లను అంతం చేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. హతమైన 12 మందిలో ఆరుగురు పాకిస్థాన్ ఉగ్రవాదులు కాగా.. మిగతా వారు జమ్ము కశ్మీర్‌లో జరిగిన ప్రధాన ఉగ్రదాడుల్లో పాల్గొన్న స్థానికులు.ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. మే 6-7 మధ్య చేపట్టిన ఈ ఆపరేషన్ సందర్భంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. ఈ దాడిలో 100 మందికిపైగా ఉగ్రవాదులను త్రివిధ దళాలు మట్టుబెట్టాయి. ఆ తర్వాత పలు ఆపరేషన్‌ల ద్వారా ఉగ్రవాద ఏరివేతను కొనసాగించాయి. వీటిలో అత్యంత ముఖ్యమైనది ‘ఆపరేషన్ మహాదేవ్’ ఈ ఆపరేషన్‌లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతమార్చాయి.జులై 28న శ్రీనగర్‌లోని దచిగామ్ ప్రాంతం సమీపంలో సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాదులు సులేమాన్, ఆఫ్ఘన్, జిబ్రాన్ హతమయ్యారు. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరులని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి రోజే శివశక్తి పేరుతో మరో ఆపరేషన్ ను భద్రతా దళాలు మొదలు పెట్టారు. ఈ ఆపరేషన్‌లో సైన్యం మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టింది.పహల్గాం దాడి తర్వాత దక్షిణ కశ్మీర్, షోపియన్, పుల్వామాలో ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు వేట కొనసాగించాయి.

## రెవెన్యూ అధికారుల చేతివాటం.. మునిపల్లిలో జోరుగా డబుల్ రిజిస్ట్రేషన్ల దందా

మునిపల్లి : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో భూముల డబుల్ రిజిస్ట్రేషన్ల దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా జోరుగా కొనసాగుతుంది. ముంబై జాతీయ రహదారికి మునిపల్లితో పాటు కంకోల్,మేళసంఘం, ఖమ్మంపల్లి, గొర్రెగట్టు, పెద్ద గోపులారం, అంతరం గ్రామాల్లో డబుల్ రిజిస్ట్రేషన్ల భూముల అమ్మకాల వ్యాపారం స్పీడుగా దూసుకుపోతుంది.గతంలో భూములు కొన్న వారు మ్యూటేషన్‌కు దరఖాస్తు చేసుకోవడంలో ఆలస్యం కావడమే ఆసరగా చేసుకుని మండలంలోని కొంతమంది రియల్ వ్యాపారులు తహసీల్ కార్యాలయంలో అధికారులతో ముందస్తు బేరం కుదుర్చుకుంటే తెల్లారే ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 30 కిలోమీటర్ల దూరంలో లేని మునిపల్లి మండలంలో జోరుగా డబుల్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు సంబంధిత ఉన్నత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇటీవల మండల కేంద్రమైన మునిపల్లితో పాటు పెద్దగోపులారం, పెద్దచెల్మడ గ్రామాల్లో డబుల్ రిజిస్ట్రేషన్లు



జరిగినట్లు పలువురు బాధితులు తహసీల్ కార్యాలయానికి వచ్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేశారు.జిల్లాలోనే పేరుగాంచిన బుగ్గ రామన్న చెరువును గత నాలుగు సంవత్సరాల క్రితం మునిపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ప్రవీణ్ కుమార్ కొంతమంది రియల్ వ్యాపారులతో చేతులు కలిపి చెరువును రియల్ వ్యాపారులకు రిజిస్ట్రేషన్ చేయడం రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుగ్గ రామన్న చెరువు రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ అధికారులపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కలెక్టర్‌ను కోరుతున్నారు.ముంబై జాతీయ రహదారికే అతి దగ్గరలో ఉన్న భూములను టార్గెట్ చేసిన కొంతమంది రియల్ వ్యాపారులు ఎకరాకు సుమారు రూ. 5 లక్షల వరకు ముట్టజెప్పుతున్నట్లు పలువురు రియల్ వ్యాపారులు పేర్కొన్నారు. వచ్చే దాంట్లో రెవెన్యూ అధికారులకే సగం పోతుందని కొందరు డబుల్ రిజిస్ట్రేషన్‌కు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం.

# నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి



నెల్లూరు, ఆగస్టు1, ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకూ ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్ధులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ అలిగేషన్స్ చేస్తున్నారు ఎంపీ గారు నొచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్ధబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారు. వైసీపీలో ఒకనాటి ప్రత్యర్ధులంతా ఇప్పుడు ఆయనకు ఎదురు నిలిచి సవాల్ చేస్తుండటంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఎంపీగారు..పెద్ద డెసిషనే తీసుకున్నారట.అలిగేషన్స్ ఎక్కువైపోవడంతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 400 కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ఆలోచనను విరమించుకున్నట్లు ప్రకటించారు. 400 కోట్ల రూపాయల పెట్టుబడితో క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నానని, ప్రభుత్వాన్ని అనుమతులు అడిగానని చెప్పుకొచ్చారు. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నట్లు చెప్తున్నారు.సొంత డబ్బుతో సేవ చేస్తుంటే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటున్న ఆయన..ఎవరన్నా ఆసక్తి ఉన్న వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టాలని వస్తే వారికి సహకరిస్తానంటున్నారు. అంతేకాదు క్వార్జ్ అంశంలోకి తనను లాగితే వాళ్ళ ఖర్మకి వదిలేస్తున్నా అని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మాటలు పడలేకే క్వార్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు ప్రకటించేశారు. వేమిరెడ్డి ఒక్కసారి గరం గరమై..నో బిజినెస్ అంటూ చేసిన వ్యాఖ్యలు సెన్సేషన్ అవుతున్నాయి. ఆయన స్వపక్షంలోని ఎదుటి పక్షంలోని ప్రత్యర్ధులు అందరికీ ఒకే మాటతో జవాబు చెప్పారా అన్న చర్చ సాగుతోంది.ఏ పార్టీతో సంబంధం లేకుండా బిజినెస్ చేసినప్పుడు అంతా బానే ఉంటుంది. ఏదైనా ఒక పార్టీకి దగ్గరగా ఉన్నప్పుడు లేక ఏదైనా ఓ పార్టీలో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నప్పుడే సమస్య వచ్చి పడుతుంది. వేమిరెడ్డికి ఎంత మంచి వ్యాపారవేత్త అని పేరున్నా..సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తింపు ఉన్నా.. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రతిపక్షాల ఆరోపణలు కామన్. వైసీపీలోఉన్నప్పుడు టీడీపీ ఆయనను టార్గెట్ చేయొచ్చు.ఇప్పుడు ఆయన టీడీపీలో ఉన్నారు కాబట్టి వేమిరెడ్డి టార్గెట్‌గా వైసీపీ ఆరోపణలు చేస్తుంది. కానీ వేమిరెడ్డి టీడీపీ ఎంపీగా ఉంటూ..తనపై వస్తున్న ఆరోపణలు తట్టుకోకపోవడం చర్చకు దారితీస్తోంది. వ్యాపారవేత్తగా ఉన్నప్పుడు అన్ని పార్టీలతో మంచి రిలేషన్స్ ఉంటాయి. కానీ రాజకీయ రంగు అంటించుకుంటేనే విమర్శలు, ఆరోపణలు కామన్. జన్యూన్‌గా క్వార్ట్జ్ ఫ్యాక్టరీతో ప్రజలకు ఉపాధి కల్పించాలనుకున్నా..వైసీపీ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పే ప్రయత్నం చేయొచ్చు.కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆలోచనే విరమించుకోవడంతో.. ఎంపీగారు ఇంత సెన్సిటీవ్ అయితే ఎలా అని చర్చించుకుంటున్నారట పబ్లిక్. ఆరోపిస్తుంది ప్రతిపక్షమైనా నమ్మాల్సింది ప్రజలు కదా ఈ చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వేమిరెడ్డి క్వార్జ్ బిజినెస్‌కు గుడ్‌బై చెప్పడం మాత్రం అటు ప్రతిపక్షంలో..ఇటు అధికార కూటమితో పాటు ప్రజల్లోనూ చర్చకు దారితీస్తోంది.

# కమలం వైపు ..వైసీపీ నేతలు

విజయవాడ, ఆగస్టు1, రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్డి బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయననే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేతలంతా బిజెపిలోకి క్యూ కడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహితుల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోందిప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓ 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ. ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

# ఆ రోడ్లకు మహర్ధశ

ఏలూరు, ఆగస్టు1,ఆంధ్రప్రదేశ్‌లో ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణ అంచనా వ్యయం రూ.2500 కోట్లకు చేరింది. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో అంచనాలు పెరిగాయి. రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. పాలకొల్లు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎత్తును పెంచారు. కొత్త అంచనాలతో డీపీఆర్ సిద్ధమవుతోంది. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు. మార్చిలోపు ఆమోదం రాకుంటే ప్రతిపాదన మొదటికి వస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన నేషనల్ హైవే నిర్మాణానికి అంచనాలు పెరిగాయి. ఆకివీడు - దిగమర్రు మధ్య జాతీయ రహదారిని నిర్మించడానికి గతంలో రూ.2400 కోట్లు అనుకున్నారు.. ఇప్పుడు ఆ మొత్తాన్ని పెంచారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో పెరిగిన అంచనాలకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. హైవే నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు.. దానిని నాలుగు లేన్లుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అంచనాలు పెరిగాయంటున్నారు.ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి ప్రాజెక్టుకు గతంలో రూ.2400 కోట్లతో అంచనాలు వేయగా.. తాజాగా మరో రూ.100 కోట్లు పెరిగింది. దీంతో కొత్త అంచనాలతో డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక) మళ్లీ సిద్ధం చేస్తున్నారు. ఆకివీడు, కాళ్ల, భీమవరం రూరల్ మండలాల మీదుగా ఈ హైవే కొత్త అలైన్‌మెంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవేలో పాలకొల్లు వద్ద ఆర్‌వోబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) నిర్మించాల్సి ఉంటుంది.. మొదట ఏడు మీటర్ల ఎత్తులో ఆర్‌వోబి అనుకున్నారు.. కానీ కొత్త నిబంధనల ప్రకారం 8 మీటర్లు ఉండాలని కేంద్రం చెప్పింది. అందుకే దాన్ని సరిచేసి కొత్తగా డీపీఆర్ పంపారు.అంతేకాదు ఈ హైవేకు సంబంధించి సిమెంట్, స్టీలు, మెటల్, కూలీల ఖర్చులను లెక్కిస్తున్నారు.. ధరలు పెరగడంతో వాటిని బట్టి కొత్త అంచనాలు వేస్తున్నారు. అలాగే కేంద్రం కొత్తగా కొన్ని మార్పులు చెప్పడంతో అంచనా వ్యయం పెరిగింది. ఈ క్రమంలో వ్యయం రూ.2500 కోట్లకు పెరిగింది. ఈ మేరకు మరో వారంలో కొత్త ఆఖఖీను కేంద్రానికి పంపనున్నారు. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు.. ఒకవేళ మార్చిలోపు టెండర్లకు ఆమోదం రాకపోతే, ఈ ప్రతిపాదన మొదటికి వస్తుంది అంటున్నారు.వాస్తవానికి ఈ హైవేను రెండు లైన్లుగా నిర్మించాలని భావించారు.. కానీ ఆ తర్వాత నాలుగు లైన్లుగా విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొత్త ఆఖఖీ ఆమోదంపై కేంద్రమంత్రి వర్మ దృష్టి పెడతారని భావిస్తున్నారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా నివేదికలో మార్పులు చేసి పంపుతున్నారు.

# శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు



తిరుమల, ఆగస్టు1, తిరుమలలో వసతి సమస్యను అధిగమించేందుకు టీటీడీ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భక్తులకు వసతి ఇబ్బందులు రాకుండా ఎన్నో చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు చేస్తూ ఈ మేరకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారిని శ్రీవాణి టికెట్లను కొనుగోలు చేసి స్వామి వారి దర్శనం చేసుకునే భక్తులకు వసతి సమస్య రాకుండా ప్రయత్నిస్తోంది. శ్రీవాణి దర్శన సమయాల్లో మార్పు చేయాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఉదయం 10 గంటలకు ఉన్న దర్శన సమయాన్ని సాయంత్రం 4.30 గంటలకు మార్పు చేసింది. ఏ రోజుకు ఆ రోజు శ్రీవాణి దర్శన టికెట్ల జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆఫ్ లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు పొందే భక్తులకు అదే రోజు దర్శనం కల్పించనుంది. తిరుమలలో దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. తిరుమలలోని గోకులం గెస్ట్ హౌస్ లో అధికారులతో సమావేశం నిర్వహించిన టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తిరుమలలో వసతి గృహాలపై భారం తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్న టిటిడి.. ఆగస్టు 1 నుంచి నూతన విధానం అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవాణి టికెట్లను జారీ చేయనుంది. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు దర్శన టికెట్లు జారీ చేయనుంది. తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తున్న టీటీడీ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్ లైన్ లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు మాత్రం యథావిధిగానే ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. నవంబర్ 1వ నుండి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద సాయంత్రం 4.30 లకు రిపోర్టింగ్ సమయం కేటాయిస్తోంది. శ్రీవాణి టికెట్ ల ద్వారా టిటిడి కి రోజు రూ. కోటిన్నర ఆదాయం వస్తుండగా ఏటా దాదాపు రూ. 500 కోట్లు వస్తోంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పు పై తీసుకున్న నూతన విధానం ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని టిటిడి భావిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం వల్ల శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా 3 రోజుల సమయం పడుతున్నట్లు టీటీడీ గుర్తించింది. దీంతో వసతిఇబ్బంది, సమయం వృధా కాకుండా ఉండేందుకు కొత్త ఆలోచనకు టీటీడీ శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. నూతన విధానం తో భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతోందని భావిస్తోంది.

# తిరుపతి ఎమ్మార్వో ఎంతకు తెగించాడంటే..

తిరుపతి, ఆగస్టు1, అతడు ఉన్నత చదువులు చదివాడు.. పోటీ పరీక్షలు రాసి ఏకంగా ఎమ్మార్వో అయ్యాడు. మండలానికి మెజిస్ట్రేట్ గా కొనసాగుతున్నాడు. అటువంటి వ్యక్తి బాధ్యతగా ఉండాలి. వివిధ సమస్యలపై తన వద్దకు వచ్చే వారికి పరిష్కారాన్ని చూపించాలి. ఒక అధికారిగా అది అతని బాధ్యత. ఆ బాధ్యతను అతడు గాలికి వదిలేసాడు. పైగా ఒక కిందిస్థాయి మహిళా ఉద్యోగిపై కన్ను వేశాడు. అంతటితో ఆగలేదు. ఏకంగా ఇంటికి వెళ్ళాడు.. చేయకూడని పని చేసేందుకు యత్నించాడు. కానీ ఇంతలోనే ఆ అమ్మాయి అమ్మ రావడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది.తిరుపతి జిల్లాలో ఓ ఎమ్మార్వో ఓ వీఆర్వోను వేధిస్తున్నాడు. లైంగికంగా ఇబ్బంది పడుతున్నాడు. తన కోరిక తీర్చాలని.. కోరిక తీర్చితే ఏదైనా ఇస్తానని ఆమెకు ఆఫర్ కూడా ఇస్తున్నాడు. సంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఆమె.. ఆ అధికారి చేష్టలను మౌనంగా భరించేది. ఎదురు తిరిగితే ఇబ్బంది పెడతాడేమోనని.. ఎక్కడికైనా బదిలీ చేస్తాడేమోనని భయపడిపోయేది. ఇదే అదునుగా ఎమ్మార్వో రెచ్చిపోయేవాడు. " నీ వయసు.. నీ అందం.. నన్ను నిలువనీయకుండా చేస్తున్నాయి. ఏదైనా చేయాలనిపిస్తున్నాయి. త్వరగా ఆ పని కానిద్దాం. మీ ఇంటికి వస్తాను. నాటు కోడి తీసుకొస్తాను. కమ్మని కూర వండు. ఆ కూరను తింటూ నీ అందాన్ని జుర్రుకుంటాను" అంటూ ఆమెకు సందేశాలు పంపినట్టు సమాచారం. ఈ సందేశాలకు ఆమె దగ్గర నుంచి రిప్లై రాకపోవడంతో.. ఏకంగా ఆమె ఇంటికి వెళ్ళిపోయాడు ఆ ఎమ్మార్వో. తన దుస్తులు తొలగించి కోరిక తీర్చాలంటూ ఆమెను ఇబ్బంది పెట్టాడు.ఇంటికి రావడం.. దుస్తులు తొలగించి తన ముందు అత్యంత దారుణంగా నిలబడటంతో.. ఆ యువతి తట్టుకోలేకపోయింది. చెప్పుతో చెంప దెబ్బలు కొట్టింది. ఆ తర్వాత ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతం ఆ ఎమ్మార్వో పోలీసులు అదుపులో ఉన్నాడు. ఈ ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.. అయితే ఆ ఎమ్మార్వో ఇప్పుడు మాత్రమే కాదని.. గతంలో అనేక సందర్భాల్లో మహిళా ఉద్యోగులను ఇలానే నరకం చూపించాడని.. ఇబ్బంది పెట్టాడని సమాచారం.

# గుంతకల్లు, గుత్తి స్టేషన్లలో సిగ్నలింగ్ క్యాబిన్

అనంతపురం, ఆగస్టు1, అనంతపురం జిల్లా గుంతకల్లు, గుత్తి రైల్వే జంక్షన్‌లకు మహర్దశ పట్టనుంది. త్వరలోనే అధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు కానుంది. ఇది కనుక పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైళ్లు.. రైల్వేస్టేషన్లలో నిర్దేశిత సమయానికే బయల్దేరుతాయని అధికారులు చెప్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పుతాయంటున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ వ్యవస్థ కంప్యూటర్ల ద్వారా నడుస్తుందని.. దీంతో రైలు ప్రమాదాలు నివారించవచ్చని చెప్తున్నారు. అయితే ఇది అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.చుక్ చుక్ రైలు.. అతనెవరో సినీ రచయిత అన్నట్లుగా మధ్యతరగతి కుటుంబానికి ఓ నేల విమానం.. అలాగే ఈ రైలు జీవిత కాలం లేటు అని కూడా అతని సహచర రచయిత ఎవరో అన్నట్లు గుర్తు.. ఎవరెన్ని విధాలుగా పొగిడినా, తెగిడినా.. రైలంటే ఓ ఎమోషన్.. రైలు ప్రయాణమంటే ఓ అనుభవం.. అది మంచిగా అయినా, ఇబ్బందికరంగా అయినా.. అయితే రైలు ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూనే ఉంటుంది. సువిశాల భారతదేశంలో కోట్లాది మంది జనం ప్రయాణించే రైలును మరింత ఉన్నతంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లాలోని గుంతకల్లు , గుత్తి రైల్వే జంక్షన్లలో రైలు ప్రయాణికుల కోసం అత్యాధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు.రైలు ప్రయాణికులను ఎక్కువగా ఇబ్బందికి గురిచేసే అంశాలు.. రైలు టైమింగ్స్.. ఫలానా సమయానికి రైలు బయల్దేరుతుందని.. లేదా వస్తుందని అనుకుంటే.. గంట అటో ఇటో కాక తప్పదు. దీంతో రైల్వేస్టేషన్లలో రైళ్ల కోసం ప్రయాణికులకు నిరీక్షణ తప్పదు. ఈ సమస్యకు చెక్ పెట్టేలా.. రైల్వేస్టేషన్ల గుండా సకాలంలో రైళ్లు బయలుదేరేలాగుత్తి రైల్వే జంక్షన్ల వద్ద రైల్వే శాఖ అత్యాధునిక వసతులు సమకూర్చుతోంది. ఇందుకోసం రూ. 47.69 కోట్లు కేటాయించారు. ఇటీవల కాంట్రాక్టర్లకు ఈ పనులను కూడా అప్పగించే ప్రక్రియ పూర్తైంది.రూ.47 కోట్లతో చేపట్టే పనులు పూర్తి అయితే.. గుంతకల్లు, గుత్తిలలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. గుంతకల్లు జంక్షన్‌లో ప్రస్తుతం మూడు సిగ్నలింగ్ క్యాబిన్లు ఉన్నాయి. అయితే వీటిని తొలగించి అన్నింటినీ ఒకేచోట అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రత్యేకంగా సిగ్నలింగ్ క్యాబిన్ నిర్మించారుఅధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి వస్తే.. సిగ్నల్స్ కంప్యూటర్ ద్వారా పనిచేస్తాయి. దీంతో రైళ్లు డేంజర్ సిగ్నళ్లు దాటడం వంటి ఘటనలకు ఆస్కారం ఉండదు. అలాగే రైలు ప్రమాదాలను కూడా నివారించవచ్చని అధికారులు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో యార్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే తప్ప.. సిగ్నలింగ్ వ్యవస్థలో మార్పులు చేయలేమని అధికారులు చెప్తున్నారు. దీంతో అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.

## నాఫ్తాలిన్ వ్యాన్ బోల్తా?

### అధికారుల అప్రమత్తం

అంబేద్కర్ కోనసీమ ,తాటిపాక ఒ.ఎన్.జి.సి ప్లాంట్ నుండి కలకత్తా వెళుతున్న నాఫ్తాలిన్ ట్యాంకర్ ముమ్మిడివరంలో బోల్తా పడింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని దొమ్మేటి వారిపాలెం వద్ద రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి పడిపోయింది. 35 వేల లీటర్లతో ఉన్న ఈ ట్యాంకర్లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు లిక్విడ్ ఉండటంతో అధికారులు అప్రమత్తమైయారు. వంద 100 మీటర్ల పరిధిలో గ్రామస్థులను వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిని అప్రమత్తం చేసారు. ముమ్మిడివరం పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# ఏపీ టెన్త్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, ఆగస్టు1, సీబీఎస్.. ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలులోకి తెచ్చింది. ఏడాదిరి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తుంది. అందులో ఏది ఎక్కువ మార్కులు వస్తే వాటినే పరిగనణలోకి తీసుకుంటారు. సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగానే రాష్ట్రాలు సిలబస్ రూపొందిస్తున్నాయి. పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ చేస్తున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పదో తరగతి పరీక్షల విధానంలో మార్పులు చేసింది. ఈమేరకు 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ప్రశ్నపత్రాల బ్లూ ప్రింట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త బ్లూ ప్రింట్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక నైపుణ్యాలను పరీక్షించేలా రూపొందించబడింది. బట్టీ చదువులకు బదులు.. విద్యార్థుల అవగాహన స్థాయిని మెరుగుపరిచే ప్రశ్నలకు ప్రాధాన్యం ఇచ్చారు.కొత్త మోడల్ పేపర్లు విద్యార్థుల సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి. ఈ ప్రశ్నలు విద్యార్థులు తమ జ్ఞానాన్ని వాస్తవ పరిస్థితులకు అన్వయించేలా, సమస్యలను విశ్లేషించి పరిష్కరించేలా ఉంటాయి. సైద్ధాంతిక పాఠాలను వాస్తవ జీవిత సందర్భాలతో అనుసంధానించే ప్రశ్నలు, ఓపెన్?ఎండెడ్ ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. ఇది విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచన, నిర్ణయాధికారాన్ని పెంపొందిస్తుంది.విద్యాశాఖ పేర్కొన్నట్లుగా, ఈ మార్పులు విద్యార్థుల పనితీరు ఆధారిత అవగాహనను పెంచడానికి ఉద్దేశించబడ్డాయి. సంప్రదాయ పరీక్షా విధానంలో ఎక్కువగా గుర్తుంచుకోవడంపై దృష్టి ఉండగా, కొత్త విధానం విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ మార్పులు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.ఈ కొత్త విధానం ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను సృజనాత్మక ప్రశ్నలకు అనుగుణంగా మార్చుకోవాలి. అదే సమయంలో, విద్యార్థులు సంప్రదాయ రాత పరీక్షలకు బదులు విశ్లేషణాత్మకంగా ఆలోచించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఈ మార్పులు విద్యా వ్యవస్థలో నాణ్యతను పెంచడంతోపాటు, విద్యార్థులను ఆధునిక పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

# అన్నదమ్ములకు పోలీస్ ఉద్యోగాలు.....




విభారే న్యూస్ ఆగష్టు 01 ఎమ్మిగనూరు..ఒకేసారి అన్నదమ్ములు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు.కర్నూలు జిల్లా గోనెగండ్లలోని అచ్చుకట్ల వీధికి చెందిన రిటైర్డ్ ఎస్ఐ షరీఫ్ సాహెబ్ ఇద్దరు కుమారులు హుస్సేన్ వలి, హసన్ వలి కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. ఇద్దరూ ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా సెలెక్ట్ అయ్యారు. తమ తండ్రి ఎస్ఐగా అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తామని హుస్సేన్, హసన్ తెలిపారు. వారిద్దరికీ పలువురు అభినందనలు తెలిపారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా పోలీసుస్టేషన్ డిఎస్పీ...



విభారే న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 01..ఎమ్మిగనూరు డిఎస్పీగా పని చేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ కు నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్. ఉపేంద్రబాబు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా ఎస్పీ మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఇదివరకు పని చేస్తున్న పూర్వపు డిఎస్పీ కె. శ్రీనివాసాచారి గుంతకల్ రైల్వే కు బదిలీ కావడం జరిగింది.మహిళలు, బాలికల పై జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అరికట్టేందుకు కృషి చేస్తామని, శక్తి యాప్,శక్తి వాట్సాప్ గురించి, మహిళా చట్టాలపై కళాశాలల్లో, పాఠశాలలో మహిళల భద్రతే లక్ష్యంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# గుమ్మల లలిత నెట్ సెంటర్ ప్రారంభించిన-ఎంఈఓ ఆంజనేయులు...







ఎమ్మిగనూరు విభారే న్యూస్ ఆగస్ట్ 01..పట్టణమందు ఖాదర్ బేగ్ కాలనీ, నియర్ ఓల్డ్ శారద కమిటీ స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన గుమ్మల లలిత నెట్ సెంటర్ ను స్థానిక ఎంఈఓ ఆంజనేయులు ప్రారంభించారు. యువత టెక్నాలజీనితోపాటు వారి యొక్క నాలెడ్జ్ ని ఇంప్రూవ్ చేసుకుని ప్రజలకు సర్వీసులు ఇవ్వాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెటర్ ప్రసాద్ ,శావల బాలరాజు, గోపి, మహేష్ ,నాసిక్, సుగాన్, పరమేష్, కేశవ్ , వేకల నరసింహులు,విజయ్, శ్రీరామ్, స్థానిక యువత పాల్గొనడం జరిగింది.

# గాజుల ఆలంకరణతో శ్రీ కామేశ్వరి అమ్మవారు

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 01 - మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు గాజుల అలంకరణ తో భక్తులకు దర్శనం భాగ్యం కలిగింది . శ్రావణమాస రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా లోకకళ్యాణార్థమై గాజుల అలంకారం చేసి , ప్రత్యేక పూజలు, కూష్మాండ బలి ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి హైదరాబాద్ వాస్తవ్యులు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులు సహకారం తో నిర్వహించడమైనది .వీరితో బాటు గాజులకు సహకరిం చిన. అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతులు. నంద్యాలవెంకట సుబ్బమ్మ, శ్రీలక్ష్మి, సూర్య కళ, రాజ్యలక్ష్మి మిత్ర నంద్యాల వారు సహకరిం చారు.



# శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరాలు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

కర్నూలుశ్రావణమాసంసేల్‌పేరుతోసైబర్‌నేరగాళ్లుమోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు శుక్రవారం తెలిపారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదని సూచించారు. శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరగాళ్లు ఆకర్షణీయమైన ఆఫర్లతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా, ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండవచ్చు. జాగ్రత్తలు:?అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దు: శ్రావణ మాసంలో వచ్చే ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే అపరిచిత లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఇలాంటి లింక్‌ల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం తస్కరించే అవకాశం ఉంది.? అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదు:తెలియని వ్యక్తుల



నుండి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లలో బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి వ్యక్తిగత సమాచారం కోరితే, వాటిని పట్టించుకోకూడదు.అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలిఏదైనా ఆఫర్ గురించి తెలుసుకోవాలంటే, అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలి.?ఖచ్చితంగా ధృవీకరించుకోవాలి:ఏదైనా కొనుగోలు చేసే ముందు, ఆఫర్ నిజమైనదేనాఅనిఖచ్చితంగాధృవీకరించుకోవాలి.?పాస్‌వర్డ్‌లను సురక్షితంగాఉంచుకోవాలి:మీపాస్‌వర్డ్‌లను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ,సురక్షితంగా ఉంచుకోవాలి. తెలియని ఫోన్ కాల్స్, ఓటీపీల పట్ల అప్రమత్తంగా ఉండాలి.? సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి:ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి.? అదేవిధంగా www.cybercrime.gov.inనిలఫిర్యాదు చేయాలి.ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు, కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కి వినతి పత్రం అందజేసిన .. ఎన్ ఎస్ యు ఐ

విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:-ఆగస్టు 1 నంద్యాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలికల మరియు బాలల హాస్టల్లో అక్రమాలకు పాల్పడుతున్న డి.డి చింతామణిని మరియు ఏ ఎస్ డబ్ల్యూ ఓ నరసింహులు పై సమగ్ర విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ ఆర్ పి ఎస్ విద్యార్థి నాయకులు జిల్లా అధ్యక్షులు శివకృష్ణ ,కార్యదర్శి శ్రీనివాసులు బీఎస్పీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణలు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినటువంటి ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పి పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన బాలల సంరక్షణ కార్యక్రమంలో డోన్ ,నందల జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు




మరియు బీసీ వెల్ఫేర్ వసతి గృహాలలో సరైన వసతులు లేవని అయితే వీటి పైన చర్య తీసుకోవాల్సిన జిల్లా అధికారులు పిల్లల పట్ల ఎటువంటి బాధ్యత లేకుండా కేవలం వారికి వచ్చే ఆదాయం పట్ల దృష్టి సాగిస్తున్నారని ,అయితే ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ సభ్యురాలు పద్మావతి గారు ఇటువంటి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ బాల బాలికల వసతి గృహాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని ఏర్పాటు చేయాలని వెన్యూలను కచ్చితంగా పాటించాలని జిల్లా అధికారులకు హాస్టల్ వార్డెన్ లకు సూచనలు జారీ చేశారు.వసతి గృహాలలో ఎటువంటి సమస్యలు ఉన్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది..

# స్టోరేజ్ ఎక్కువ ఉన్న సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయండి

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




- - విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 01 - స్టోరేజ్ ఎక్కువ ఉన్న సీసీ కెమెరాలను బ్యాంక్ లో ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. బ్యాంకుల భద్రతా ప్రమాణాల పై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో మరియు మధ్యప్రదేశ్,హర్యానా, తమిళనాడు పలు రాష్ట్రాలలో జరిగిన బ్యాంక్ దొంగతనాల గురించి తెలియజేస్తూ అలాంటి సంఘటనలు నంద్యాల జిల్లాలో జరగకుండా బ్యాంక్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు కనిపించేలా సీసీ టీవి కేమరాలను అమర్చడమే కాకుండా ఏటిఎమ్ ల వద్ద రాత్రి పగలు పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యే దృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక హెచ్ డి కెమెరాలను అమర్చుకోవాలి.వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.నగదు రవాణా సమయంలో శిక్షణ పొందిన లైసెన్స్ కలిగిన ఆయుధం ఉన్న గార్డులను నియమించాలన్నారు. బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు తెలిసి ఉండాలి.మీ బ్యాంక్ నందు అత్యవసర కాల్ నెంబర్లు మరియు సైబర్ క్రైమ్ కు సంబందించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు .

# ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్న అర్షద్

## అభినందించి సత్కరించిన మంత్రి ఫరూక్

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 01 - థాయిలాండ్ లో చియాంగ్ మయి నగరంలో జూలై నెలలో యూనియన్ సైక్లింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో థాయిలాండ్ పారా సైక్లింగ్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన రెండవ లానా పారా సైక్లింగ్ కప్ ఛాంపియన్ షిప్ లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ తరపున పాల్గొన్న నంద్యాల దివ్యాంగ పారా సైక్లింగ్ క్రీడాకారుడు వివిధ కేటగిరీలలో ట్రాక్ మరియు రోడ్డు సైక్లింగ్ పోటీలలో 12 బంగారు పతకాలు సాధించాడు. అర్షద్ ఈ విజయాలతో ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ క్యాంప్ ఆఫీసులో జరిగిన అభినందన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ అర్షద్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి




ఫరూక్ మాట్లాడుతూ అర్షద్ చిన్నతనంలో ప్రమాదంలో కాలు కోల్పోయినప్పటికీ క్రీడల పట్ల మక్కువతో వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం నంద్యాలకు, రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. అర్షద్ సాధించిన విజయాలు దివ్యాంగులకు స్ఫూర్తిదాయకమన్నారు.చిన్నప్పటి నుండి అర్షద్ ను డాక్టర్ రవి కృష్ణ ప్రోత్సహించాడని అభినందించారు.రాష్ట్ర నూతన క్రీడా విధానంలో అంతర్జాతీయ పతకాలు సాధించిన క్రీడాకారులు, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయని, అర్షద్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకువెళ్లి మంచి ఉద్యోగం రావడానికి సహకరిస్తానన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ అర్షద్ పారా సైక్లింగ్ లోనే కాకుండా, పర్వతారోహణలో మౌంట్ భగీరథి అధిరోహించాడని, అదేవిధంగా స్విమ్మింగ్, బాడీ బిల్డింగ్, వీల్ చైర్ ఫెన్సింగ్ , ఆర్చరీ వంటి క్రీడలలో కూడా రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచాడని అన్నారు. అర్షద్ మాట్లాడుతూ ఈనెల బెల్జియంలో జరగనున్న ప్రపంచ రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి వెళ్తున్నానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షుడు ఖలీల్ మనియార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జిలాని, అర్షద్ తండ్రి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం

## మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 01 - 'అన్నదాతా సుఖీభవ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ.20 వేలు అందజేసేందుకు చర్యలకు ఉపక్రమించిందని' మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పేర్కొన్నారు. అన్న దాత సుఖీభవ పథకం శనివారం మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ చేతుల మీదుగా కానాల గ్రామంలో ఉన్న బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు వివరించారు. ఆగస్టు 2న లాంఛనంగా ప్రారంభిస్తారు. అన్నదాతా సుఖీభవకు తోడుగా పీఎం కిసాన్ పథకంతో కలిపి సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం ఇస్తారు. కేంద్ర వాటాగా రూ.6 వేలు, రాష్ట్రం నుంచి రూ.14 వేలు ఇస్తారన్నారు. మూడు విడతల్లో మంజూరు చేసే సొమ్ములో తొలివిడతగా ఆగస్టు 2న రెండు పథకాల కింద రూ.7వేలు జమ అవుతాయన్నారు.



# జూలై 2025లో 32,575 యూనిట్లను విక్రయించిన టయోటా కిర్లోస్కర్ మోటార్

బెంగుళూరు. విభారే. ప్రతినిధి ఆగస్టు, 01 2025: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తన అమ్మకాల పనితీరును ఈ క్రింది విధంగా ప్రకటించింది. టయోటా కిర్లోస్కర్ మోటార్ (ఒఐఓ) తన అమ్మకాల పనితీరును ఈ క్రింది విధంగా ప్రకటించింది:నెలవారీ వృద్ధి: (జూలై 2025 మా జూలై 2024) వై-ఓ-వై 32, 575 యూనిట్స్ 31,656 యూనిట్స్ 3% ఇందులో దేశీయ మార్కెట్లో అమ్ముడైన 29,159 యూనిట్లు మరియు ఎగుమతి చేసిన 3416 యూనిట్లు ఉన్నాయి.ఆర్థిక సంవత్సరం వృద్ధి: (ఏప్రిల్ జూలై 2025 లబ ఏప్రిల్ ? జూలై 2024) ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలలు 1,19,632 యూనిట్స్ 104,861 యూనిట్స్ 14% క్యాలెండర్ సంవత్సరం వృద్ధి: (జనవరి ? జూలై 2025 లబ జనవరి ? జూలై 2024ఏజీని ?2025ఏజీని - 2024 ఉతీనీలిబిష్టక్యాలెండర్ సంవత్సరం మొదటి ఏడు నెలలు 2,07,460 యూనిట్స్ 181,906 యూనిట్స్ 14%"జూలై 2025లో 32,575 యూనిట్ల విక్రయాల ద్వారా 3% వృద్ధిని సాధించగలిగినందుకు మేము సంతోషంగా ఉన్నాము. మా ఉత్పత్తులకు మార్కెట్‌లో స్థిరమైన ఆదరణ లభించడం, వినియోగదారులపై నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తోంది. ఉత్తమ నాణ్యత కలిగిన ఉత్పత్తులు, మెరుగైన విలువ ఆధారిత సేవలు, మరింత విస్తరించిన సేవా పరిధి ద్వారా మార్కెట్‌కి సేవలందించడంపై మేము దృష్టి కేంద్రీకరించడమే కాక, రాబోయే నెలల్లో ఇవే వృద్ధికి ప్రధానంగా నిలవనున్నాయని మేము విశ్వసిస్తున్నాము."వరీందర్ వాధ్వా, వైస్ ప్రెసిడెంట్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ఈ నెలలో కీలక ఉత్పత్తి మైలురాళ్ళు:?టయోటా గ్లాంజా మరియు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనాలకు ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చిన లిమిటెడ్ ఎడిషన్ ప్రెస్టేజ్ ప్యాకేజీలకు మార్కెట్‌లో ఉత్తేజకరమైన స్పందన లభించింది. ఇన్నోవా హైక్రాస్ వాహనానికి భారత ఎన్ క్యాప్ ద్వారా పెద్దలు మరియు పిల్లల రక్షణలో 5-స్టార్ భద్రతా రేటింగ్ లభించడమే కాదు, ఇది టయోటా భద్రతాపరమైన నాయకత్వంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.?టయోటా గ్లాంజా వాహనంలో అన్ని వేరియంట్లలో కూడా స్టాండర్డ్ ఫీచర్‌గా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రవేశపెట్టడం ద్వారా డ్రైవర్‌కు మరియు ప్రయాణికులకు సమగ్ర రక్షణను అందిస్తున్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190